

# సమాజం విసిరిన రాళ్ళు

డాక్టర్ కె. వి. కృష్ణకుమారి

లలిత కన్నీళ్ళు నిండుగా మెరిశాయి తృప్తిగా మెరుస్తున్నాయి.

ఈ ముప్పైఏళ్ళ జీవితంలో ఎన్నడూ ఎరుగని తృప్తి ఏదో తెలియని— ఆత్మవిశ్వాసంతో మనస ఊ కమ్ముకుంది. ముల్లులా గుచ్చుకొంటున్న గతాన్ని— ధైర్యంతో దాన్ని పెరికి పారవేసిన ప్రస్తుతాన్ని— మరోసారి— ఎన్నోసార్లులాగే — ఆత్మ పరిశీలన చేసుకుంటూ అలసటగా వెనుకకు వాలింది లలిత.

"నీకు మతేమన్నా పోయిందా? నువ్వెంత? నీ తాహతెంత? వెనకా ముందూ ఆలోచించే చేస్తున్నావా ఈ పని? మాకేం నచ్చలేదు.

తనని కాలేజీలో చేర్పించేరోజు పెదనాన్నలు, మావయ్యలు అనబడే ఆత్మీయులు— నాన్న మీద ఒంటి కాలిమీద లేచారు.

"తాహతుకు మించిన పనేకాదు తప్పేమవి కాదు. లలిత తెలివి గలది. చదువుకుంటానని నోరు తెరచి అడిగింది. కట్నాలిచ్చి పెళ్ళిళ్ళు ఎలాగూ చేయలేను. ఈ రెక్కాడినంతకాలం దాని చదువుకు లోటులేకుండా చేస్తే ...... ఏమో— మొగపిల్లవాడయితే తప్పేదా? లలిత గుణం మీకు తెల్సు. నేను కాకపోయినా పిల్లలకింత ఆధారమౌతుంది."

మొదటిసారిగా అన్నలని ఎదిరించారు నాన్న. ఆత్మబంధువులమనుకునే వాళ్ళకి ఎదురు చెప్పి తనకోసం కండలు కరిగించారు. రక్తాన్ని ధారపోశారు.

ఎవరికిష్టం లేకపోయినా లలిత గ్రాడ్యుయేట్ అయింది.

తనకు తాహతు లేకపోయినా తాహతున్నంత వరకూ లలితని చదివించారు. మా నాన్నగారు ఈ బడిపంతులు ఇంట్లోనే గంపెడు సంసారాన్ని నెట్టుకొచ్చారు.

రెక్కల్లో శక్తి క్షీణించాక ఉద్యోగానికివయసైపోయిందని ప్రభుత్వం గుర్తుచేశాక భూమి మీద నూకలయిపోయేరోజూ దగ్గర కొచ్చిందని తెలుసుకుని ఇంటి బాధ్యత లలిత చేతుల కప్పగించి. ఆ ఇంటి దీపం కొడిగట్టింది.

ఏనాడో పోయిన భార్యను వెతుక్కుంటూ వెళ్ళిపోయింది. తండ్రిపోయినఅంధకారంతో అరుగురు పసివాళ్ళు అక్కను పట్టుకుని బావురు మన్నారు.

తండ్రి తమకు మిగిల్చిన అండవైపు ఆత్రంగా చేతులు చాపారు.

రెక్కలురాని అమాయకపు పక్షులు—
రెక్కలు కూలిన అనాథ కూనలు—
యితం తెలియని పసి హృదయాలు—

తన రక్తాన్ని పంచుకున్న తన నీడకోసం తపించిపోతుంటే— లలిత హృదయం ద్రవించింది.

రక్తం పొంగి కళ్ళను నింపింది.

కర్తవ్యం స్ఫురించింది.

తండ్రి బాధ్యతను స్వీకరించే ప్రయత్నంలో ఆ ఇంట్లో ఆరిన దీపాన్ని తిరిగి వెలిగించింది.

కళతప్పిన పసికూనలు కళకళలాడుతూ తిరుగుతుంటే పెనుతుఫానుకు గురయిన సంసారం గాలివాటుకు నిలద్రొక్కుకుని దీపం వెలుగులో ముచ్చటగా కన్పిస్తుంటే అప్పటిదాకా పొడికళ్ళను వొత్తుకున్న బంధువుల కళ్ళల్లో నలకలు, గరగరలు మొదలుపెట్టాయి.

కూలిన చెట్టుమీద తలోదెబ్బ వెయ్యటానికి వేయి కళ్ళతో ఎదురుచూసిన వాళ్ళ కళ్ళకి చిగురులు తొడుగుతున్న చెట్టు కంటి మంటను ఎక్కువ చేసింది.

జోలి పట్టుకుని అడుక్కుంటుంటే తలో ముద్దా వెయ్యటానికి సిద్ధంగా వున్న బంధువులు కడుపు నిండుగా తింటున్న వాళ్ళని చూసి ముద్దమింగుడు పడక అవస్థలు పడ్డారు. లలిత అవస్థలుపడి ఉద్యోగం సంపాదించుకోవటంలో తమకు నష్టం లేక పోయినా అందరి పంచా చేరి దేబిరిస్తారనుకున్న అనాథలు, గుట్టుగా గూడుకింద వుండటం, చుట్టుపక్కల సమాజానికి కన్నుకుట్టింది.

కడుపు మండింది.

ఆ మాట కార్చిచ్చులా లలితనుచుట్టుకుంటే అదో తృప్తి.

అదో కాలక్షేపం.

ఆ మంటలో ఆ కుటుంబం ఆహుతిఅవుతుంటే గుండె నవ్వుతున్నా పెదాలతో ఏడవచ్చు. ఆనంద బాష్పాలను కన్నీరుగా భ్రమింప చేయవచ్చు. ఊపిరాడని సానుభూతి పంధించి, హాయిగా ఊపిరి పీల్చుకుని తృప్తిగా నిద్రపోవచ్చు.

తమ ఇంటి ఉన్నతిని వెయ్యింతలు ఊహించుకుని.

ఎదుటి మంటల వెలుగులో తనివితీరా చూసుకోవచ్చు.

అందుకే చిటపటలు రేగాయి.

చితుకులు వెతికారు.

ఆ లలితను చూశావా? బోగందానిలాదాని వేషమూ అదీనూ అసలు దానికి పైనో ఉద్యోగం ఎలా వచ్చిందీ అడగరేం... దానిపై ఆఫీసర్ లేడూ దాన్ని అప్పుడప్పుడు కారులో తిప్పుతూ వుంటాడే ఆ లక్షాధికారి వాడ్ని పట్టింది...

"...చచ్చింది... ఆ జీతంతోనే ఆ ఫర్నిచరంతా ఎలతుందో? అనకూడదు కానీ రామ వాథం కడుపునతెడ పుట్టింది....అర్ధరాత్రుళ్ళు ...తలుపు చప్పుళ్ళు... అవీ... రిక్షావాళ్ళు చెప్పార్లే."

"...ఏదయినా దాగుతుంది కానీ రంకు దాగదట్రాయ్... నువ్వే చెప్పింది విశషే... కాదనం... కానీ ఆ ఆఫీసర్ని చీటికి.మాటికి ఇంటికి పట్టిగానే తెస్తుందే ఖర్మ...తమ్ముడు కూతురని చెప్పుకోటానికే సిగ్గుగా వుంటేను."

మీ అక్కయ్యా బ్రతికివున్నాళ్ళూ .. మీకు తెలీదు. ఎంత పవిత్రంగా బ్రతికిందని... ఇప్పుడీలం..."

మనమూ గుట్టుగా సంసారాలు చేసుకునే వాళ్ళం. మనకీ పెళ్ళి కావలసిన ఆడపిల్లలున్నారు... అదొక్కటే లేదు... దాని షోకులు చూసి ... మగపిల్లలెక్కడ చెడిపోతారోనని మా భయం...."

... ఆ చచ్చేదేదో... ఆ ఆఫీసర్నంటే చావకూడదూ... అర్ధరాత్రి భాగవతాలెందుకూ .. మన పరువుని ఎండబెట్టడం ఎందుకు?"

...ఆ సంగతి మీకు తెలీదా? ఆ ఆఫీసరు కులంతక్కువ్వాడేకాదు— పెళ్ళయి పెళ్ళాన్ని చంపి దాని చెల్లెల్నే ఇప్పుడు వుంచుకున్నాడు ... ఈ లలిత దీపంచుట్టూ తిరిగే పురుగులా ఎప్పుడో అప్పుడు మాడిపోవటం ఖాయం... ఆ పిల్లలు చిప్పట్టి కోటమూ ఖాయమే."

స్నేహాలం పరచిన చితుకులమీద—

అది వేసిన నిప్పురవ్వలు—

ఇంతే. అంతే లలిత ఏర్పరచుకుంటున్న పచ్చని ఇంటిచుట్టూ. దివానంలాగా, కమ్ముకుని... ఎర్రగా చేతులు చాచి. సమీపించబోతుంటే. కౌగలించుకోబోతుంటే...

చల్లని చెయ్యి తన స్త్రీత్వాన్ని తడుముతుంటే—

బలమైన చేతులు . ఆత్రంగా—ఆప్యాయతతో—తనని హత్తుకుంటుంటే.

మండే తన హృదయంమీద పన్నీటిజల్లులా ముద్దువర్షం కురిపిస్తుంటే—



ఈ తరం మనిషితో జయప్రద

పండినమోదుగు వసంతశోభతో కళ్ళారా చూచుకుంటుంటే—

క్షణంకూడా విడిచి ఎప్పటికీ - ఎప్పటికీ—విడిచి వుండలేనంత గాఢంగా తనని కళ్ళారా చూసుకుంటుంటే

తనకోసం నిర్మింపబడ్డ ఆ మందిరంలో—

తనకోసమే మిగిలిన ఆ మందిరంలో - వెక్కిళ్ళుపెడుతున్న లలితని.మరింత గాఢంగా దగ్గరకు తీసుకున్నాడు ప్రభాకర్—

"పిచ్చీ! ఏమిటిది? కొత్త పెళ్ళికూతురివి ఇలాగేనా వుండాల్సింది...ఛ ఛ...ముందు కళ్ళు తుడుచుకో...ఏదీ...అలా...చెప్పినట్లు వినాలి...చూడూ అందరికీ ఒకటే మేటర్ తెలుగులో టైప్ చేయించి . కింద సంతకాలు పెట్టాను. పైన ఎవరెవరికో వ్రాయాల్సిన బాధ్యత మటుకు నీది. ఓ కె...త్వరగా కానివ్వాలి..."

వొణుకుతున్న చేతుల్తో కౌగిళ్ళు అందుకుంది లలిత.

శ్రీ...

నా పేరు ప్రభాకర్. లలిత పై ఆఫీసర్ని. మీరన్నట్టు నిజంగా లక్షాధికారినే అన్నివిధాలా మీకన్నా ఎంతో పై అంతస్తులో వున్నవాణ్ని. ఇలా మీముందు నిలబడి చెప్పాల్సిన ఖర్మను లలితకోసం ఆనందంగా బాధ్యతగా స్వీకరిస్తున్నాను.

లలితకు అన్ని విధాలా అండగావుండి ఆధారంలేని ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన ఆత్మబంధువుల్లో ముఖ్యులుమీరు. ఆవిడా, పిల్లలూ చీకట్లో వున్నప్పుడు ఆ చీకటి శాశ్వతం కావాలని మనసారా కోరుకున్న శ్రేయోభిలాషులు మీరు. కానీ మీకు ఆశాభంగమైంది.

అంధకారంలో చిరుజ్యోతి వెలిగించింది లలిత.

అనాథలైన వారికి ఆధారమైంది.

మీ అశాంతికి కారణమైంది.

అందుకే అందరూ కలో రాయీ వేశారు.

ఆ చిన్న ఇంటిమీద కత్తికొద్దీ విసిరారు.

అదంతా గతం.

ఇప్పుడు మీరందరూ మీ మీ కర్మలకు తగ్గ ప్రతిఫలం కోసం ఎదురు చూస్తూవుంటారని తెలుసు...

నేను భార్యని చంపుకోలేదు. విధి ఆవిడ్ని కాటువేసింది. ఆవిడ చెల్లెల్ని నేను "ఉంచుకోలేదు" మీలాంటివారి బారినుండి కాపాడటానికే నాకూ, చెల్లెలాంటి ఆవిడ్ని నా దగ్గర ఉంచుకున్నాను...

మీరు తట్టుకోలేరని తెల్సు. అందుకే అసలు విషయాన్ని ఒక్క ముక్కలో చెప్పి ముగిస్తాను.

లలితలాంటి బాధ్యతెరిగిన పవిత్రమూర్తిని నా భార్యగా స్వీకరించబోతున్నాను. కలకాలం నా గుండెల్లోనే దాచుకుని మీలాంటివారి బారినుండి రక్షించుకోబోతున్నాను,

ఆవిడ కుటుంబ బాధ్యతను నా బాధ్యతగా నేను సంతోషంగా స్వీకరిస్తున్నాను.

ఎందుకంటే నేను లక్షాధికారిని.

హోదాగల అధికారిని కూడా.

రాగలిగితే మా పెళ్ళికి రండి.

—ప్రభాకర్

"ఆ హాపీస్ ఛాలా...!"

లాలనగా అడుగుతున్న ప్రభాకర్ గుండెల్లో నిశ్చింతగా ఒదిగిపోయింది. లలిత. పెనవేసుకున్న ఆ హృదయంమీద చేతి కన్నీళ్ళు శాశ్వతంగా ఇంకిపోయాయి.